


# సూర్య

www.suryaa.com

శనివారం,18 అక్టోబర్ 2025

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

8 పేజీలు


### బాలికలు అన్ని రంగాలలో

# అభివృద్ధి చెందాలి

**- అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టర్, జడ్‌పి చైర్‌పర్సన్**







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక గవరవరం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.జ్యోతిప్రజ్వలన చేసి జిల్లా కలెక్టరు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ పాఠశాలల్లో వివిధ రకాలు పోటీల్లో గెలుపొందిన 14 మంది బాలికలకు ప్రశంశాపత్రాలు, జ్ఞాపికలతో జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘనంగా సన్మానించారు.లావూరి హిమబిందు మాట్లాడుతూ నా తల్లితండ్రులు ఆక్వా చెరువుల్లో పనిచేయటం వలన చదువును మధ్యలో మానేశానని, అంగన్వాడి టీచర్లు ప్రోత్సాహంతో తిరిగి నేను పదవతరగతిలో చేరానని, నేను పోలీసు అధికారిగాని డాక్టరు కావాలి అనుకుంటున్నానని తన విజయగాధను తెలిపింది. దీంతో ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టరు,జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ బాలికకు శాలువా కప్పి, ప్రశంశాపత్రం,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మేము సైతం అనే ఫ్లెక్సీ బోర్డుపై జిల్లా కలెక్టరు సంతకం చేశారు. మీరక్షణ -మా కర్తవ్యం శక్తి యాఫ్‌ను ఆవిష్కరించి,ప్రతిమహిళ,ప్రతి బాలిక శక్తియాఫ్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్య అనే ఆయుధంతో ప్రతిబాలిక ఉన్నతశిఖరాలను అధిరోహించాలని, నవ సమాజానికి స్ఫూర్తి దాయకంగా నిలవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు,

- తరువాయి 2లో..

## వివాహితను వేధించిన కేసులో యువకుడికి ఏడేళ్ల జైలు శిక్ష

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ న్యాయమూర్తి ఆర్.వి.వి.ఎస్.మురళి కృష్ణ కొయ్యల గూడెం పోలీస్ స్టేషన్ క్రైమ్‌నెంబర్337/2021యు/ఎస్ 354(ఏ)354(డి) 448,506, 376 ఆర్/డబ్ల్యూ 511ఐపీసీ కేసులో ముద్దాయి మాండ్రు వెంకట ఆనంద్ 26 సంవత్సరములు అనే యువకుడికి 7సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు.యర్నగూడెం గ్రామము దేవరపల్లి మండలం అను అతనిపై నేరం రుజువు అయిన నేపథ్యంలో 7సం.ముల జైలుశిక్ష, జరిమానా 1000 విధించిన న్యాయ స్థానం. జరిమానా కట్టని పక్షాన మరొక నెల రోజులు పాటు సాధారణ జైలు శిక్షకు ఆదేశాలు ఇచ్చారు.నేరం జరిగిన విధానంఫిర్యాదు భర్త, ముద్దాయి అయిన మాండ్రు వెంకట ఆనంద్ స్నేహితులు. ఫిర్యాదు ఇంటి వద్దకు ఫిర్యాదు భర్త స్నేహితుడైనటు వంటి ముద్దాయి తరచుగా వస్తూ వెళుతూ ఉండేవాడని, భర్త లేని సమయంలో ఫిర్యాదు ఇంటికి ముద్దాయి వచ్చి నువ్వంటే నాకు చాలా ఇష్టం నువ్వు నా కోరిక

- తరువాయి 2లో..

## తమ్మిలేరుపై హైలెవెల్ కాజ్‌వే కోసం సీఎంకు వినతి



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** చింతలపూడి - చాట్రాయి మండలాల మధ్య తమ్మిలేరు నదిపై శివపురం-చిన్నంపేట గ్రామాల వద్ద హైలెవెల్ కాజ్వే నిర్మాణానికి అనుమతి ఇప్పించాలని తెలుగు రైతు ఏలూరు జిల్లా అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావుకు సీఎం చంద్రబాబుకి వినతిపత్రం ఇచ్చారు. హైలెవల్ బ్రిడ్జి,ఇళ్లస్థలాల సమస్యల పరిష్కారం కోసం మంత్రి,ఎంపీ, ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలతో సహా సీఎంను కోరినట్లు వెంకటేశ్వర రావు తెలిపారు.

## దీపావళి సందర్భంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో దీపావళి పండుగ సందర్భంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. ఈనెల ఈనెల 18వ టీడీ నుండి 21వ తేదీ వరకు జిల్లా కలెక్టరేట్‌లో 1800 2331077 టోల్‌ఫ్రీ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందని, ఎక్కడైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సహాయం కోసం 18002331077 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే సిబ్బంది నమోదు చేసుకుని సహాయచర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.

### పోలవరం నిర్వాసితులకు

## రూ.1,100 కోట్ల పరిహారం చెల్లింపు

**- ముందుగానే దీపావళి పండుగ : ఎంపీ పుట్టా మహేష్ వెల్లడి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయన్నారని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో భాగంగా తాజాగా గురు వారం రూ:1,100కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఒక ప్రకటనలో ఎంపి వెల్లడించారు. తమ ఖాతాల్లో పరిహారం సొమ్ము జమఅయిన విషయం తెలుసుకుని,కృతజ్ఞతలు తెలియ చేస్తూ కుక్కునూరు, వేలేరుపాడు, దేవీ పట్నం మండలాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నుంచి పలువురు ఎంపీ కార్యాలయానికి ఫోన్లుచేయగా, స్పందించిన ఎంపీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేలోపే ప్రతి ఒక్క నిర్వాసితునికి కూడా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.కేంద్రంలో నరేంద్రమోదీ నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం,

- తరువాయి 2లో..

### నిర్వాసితులకు

## రూ.1100 కోట్లు పరిహారం జమ

**- పోలవరం ప్రాజెక్టు పరిధిలోని ప్రతి కుటుంబానికి న్యాయం**

**- శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం కింద రూ.1100 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.దీంతో నిర్వాసితులకు ముందస్తు దీపావళి పండుగ వచ్చిందని అన్నారు.నిర్వాసితుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో భాగంగా తాజాగా రూ.1,100కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ తమ బ్యాంకు ఖాతాల్లో పరిహారం సొమ్ము జమ అయిన విషయం తెలుసుకున్న కుక్కునూరు, వేలేరుపాడు, దేవీపట్నం మండలాలకు చెందిన నిర్వాసితలు ఎమ్మెల్యే బాలరాజుకుఫోన్‌లో కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం

- తరువాయి 2లో..

# గంగానమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటులు మురళీమోహన్





**ఏలూరు,మేజర్ న్యూస్ :** 150 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఏలూరు తూర్పు వీధిలోని శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయాన్ని ప్రముఖ సినీ నటులు, నిర్మాత, మాజీ ఎంపీ, జయభేరి సంస్థల అధినేత మాగంటి మురళీమోహన్ శుక్రవారం ఉదయం దర్శించుకుని శ్రీ గంగానమ్మ అమ్మవారికి, శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత ఘనంగా జరగనున్న ఏలూరు తూర్పు వీధిలోని శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర 2025- 26 సందర్భంగా ఈనెల 31వ తేదీన అమ్మవార్లకు ముడుపు కట్టుట ,పందిరి రాటవేయుటతో జాతర మహోత్సవ ఘట్టం ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర కోసం జరుగుతున్న ఏర్పాటులను షెడ్యూల్ వివరాలను మురళీమోహన్ ఆలయ కమిటీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వంకినేని భాను ప్రకాష్ మాట్లాడుతూ గతం కన్నా మరింత వైభవముగా అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని,అమ్మవార్ల దర్శనాల కోసం విచ్చేసే లక్షలాదిమంది భక్తుల కోసం ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కూడా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చేసిన మురళీమోహన్‌తో స్థానికులు, భక్తులు మర్యాదపూర్వకంగా కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## పోలవరం నిర్వాసితులకు రూ.1,100 కోట్ల పరిహారం చెల్లింపు

మొదటిపేజి తరువాయి

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసేందుకు ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో, నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కూడా అంతే చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు నిర్వాసితుల పరిహారం విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ ఏడాది జనవరిలోనే 1,000 కోట్ల పరిహారం నిధులు తమ ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ఈ దీపావళి పండుగ ముందు తాజాగా మరో రూ: 1,100 కోట్లు విడుదల చేయటం నిర్వాసితుల కుటుంబాల్లో ఆనందాన్ని, వెలుగులను నింపుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## నిర్వాసితులకు రూ.1100 కోట్లు పరిహారం జమ

మొదటిపేజి తరువాయి

పూర్తిఅయ్యేలోపే ప్రతి ఒక్క నిర్వాసితునికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ నాయ కత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసేందుకు ఎంతచిత్తశుద్ధితో ఉన్నారో అర్ధమవు తుందని అన్నారు. ఇంకాపరిహారం అందాల్సినవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి,ఇళ్ళ నష్టపరిహారానికి సంబంధించి ఇంకా పెండింగులో ఉన్న బిల్లులతో పాటు కొత్తగాపెట్టబోయే బిల్లులను ప్రభుత్వానికి సమర్పిస్తే, నిర్వాసితులఖాతాల్లోపరిహారం జమచేసేం దుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బాలరాజు వెల్లడించారు.

## సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పరిశీలిస్తున్న జిల్లా అధికారులు



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం బి కొండేపాడు రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పరిశీలిస్తున్న జిల్లా సర్వే భూమి రికార్డులు పశ్చిమగోదావరి జిల్లా అధికారి భీమవరం కె.జాషువా బి కొండేపాడు గ్రామంలో రైతులతో మాట్లాడుతూ మీకు భూ సర్వే జరుగుతున్నట్లుగా సమాచారం వస్తుందా లేదా అడిగి తెలుసుకున్నారు. సర్వే టిమ్ ముందు రోజు ఫోన్ చేసి రైతుల భూములు చూడడానికి వస్తున్నారని రైతులు తెలిపారు. భూమి సర్వే విషయంలో రైతులందరూ భూమ్మీద పై హాజరై భూమి వివరాలు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే తాడేపల్లిగూడెం రౌతు రామకృష్ణ, మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ దీప్తి లాస్య , గ్రామ సర్వేయరలు రైతులు పాల్గొన్నారు.

## 22న రవాణా శాఖ సీజ్ చేసిన వాహనాల వేలం

**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** రవాణా అధికారి పరిధిలో సీజ్ చేసిన వాహనాలను జంగారెడ్డిగూడెం ఆర్టీసీ బస్ డిపో వద్ద ఈనెల 22న వేలం వేయనున్నట్లు రవాణా శాఖ అధికారి రంగనాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 5వేలు ధారావతం చెల్లించి పాల్గొనాలని, వేలం దక్కించుకున్న వారు జీఎస్టీతో కలిపి వాహనం సొమ్ము చెల్లించాలని,ఇతర వివరాలకు జంగారెడ్డిగూడెం ప్రాంతీయ రవాణా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. 3 మోటార్ సైకిళ్లు,7 గూడ్స్ వాహనాలు,6 మ్యాక్స్ క్యాబ్‌లు బస్ డిపో వద్ద మ్యాక్స్ క్యాబ్,మోటర్ క్యాబ్ కుక్కునూరు ఫైర్ స్టేషన్ వద్ద అందుబాటులో ఉంటాయని, వీటిని పరిశీలించి కొనవచ్చునని రవాణా శాఖ అధికారి రంగనాయకులు పేర్కొన్నారు.

# ఈ శ్రమ పోర్టల్‌లో సభ్యత్వం నమోదు

కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ : కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ఈ-శ్రమ్ పోర్టల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పోలవరం ఇంచార్జ్ లేబర్ ఇన్స్పెక్టర్ లలిత కుమారి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో వినాయకుని ఆలయం వద్ద శుక్రవారం ఆటో కార్మికుల వద్ద నుండి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా లలిత కుమారి మాట్లాడుతూ ఈ శ్రమ్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ఎటువంటి రుసుము చెల్లించక్కర్లేదని, ఈ నమోదు ప్రక్రియ సమీప సి ఎస్ సి సెంటర్లు , పోస్ట్ ఆఫీసులు, వద్ద గ్రామ, వార్డు సచివాలయంలో చేయించుకోవచ్చని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులు ఎవరైనా తప్పనిసరిగా ఈశ్రమ్ నమోదు చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ సీ లు సాల్మన్ రాజు, రేవతి, జూనియర్ అసిస్టెంట్ ఎం.వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## బాలికలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

మొదటిపేజి తరువాయి

రక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టరు సుదీర్ఘంగా వివరించారు. మహిళలు,రక్షణ కోసం అత్యవసర సమయాల్లో టోల్ ఫ్రీ నెంబర్లు ద్వారా తమ సమస్యలను చెప్పు కోవచ్చునన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఎందుకు జరుపు కుంటున్నామని,కొన్ని ప్రశ్నలు వెయ్యగా కొంతమంది బాలికలు చెప్పిన సమాధానంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇద్దరికీ నగదు బహుమతులు అందజేశారు. ప్రతి మహిళ, బాలిక తన ఆత్మస్థైర్యం పెంపొందించుకుని జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు సాధన ద్వారా సమాజంలో స్థిరమైన స్థానం పొందాలని సూచించారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని,విద్యార్ధి, విద్యార్థినులు చదువు మీద ప్రత్యేక దృష్టి పెడితేనే వారు సమాజంలో గౌరవంగా జీవించేఅవకాశం ఉంటుందని అన్నారు.

స్మార్ట్ఫోన్లు,లాప్టాప్‌లు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,ఐసిడియస్ ఆర్జేడి బి.సుజాతారాణి, పిడి ఏ.శారద, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.పి.జె.అమృతం, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్షమమ్మ, జిల్లా శిశుసంరక్షణ అధికారి డా.సి.హెచ్.సూర్య చక్రవేణి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయ రాజు, తహశీల్దారు గాయత్రీదేవి,నోడల్అధికారి ఏలూరు తులసి,కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ,సిడిపివోలు, కళాశాల అధ్యాపకులు, జిల్లా ఐసిడియస్ ఉద్యోగినులు, అంగన్వాడి సెంటర్ల సిబ్బంది, పట్టణ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహితను వేధించిన కేసులో యువకుడికి ఏడేళ్ల జైలు శిక్ష

మొదటిపేజి తరువాయి

తీర్చమని అడగగా ఫిర్యాది మందలించినట్లు పేర్కొన్నారు. అయినా అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడం లో ఫిర్యాది ఇద్దరు పిల్లలను తీసుకుని తన పుట్టింటికి దిప్పకాయలపాడు వెళ్లిపోగా అప్పు డప్పుడు ఆమె భర్త తన వద్దకు వచ్చి వెళుతూ ఉంటాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

2021 సంవత్సరం జూన్ నెల 12వ తేదీ మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో ఫిర్యాది ఇంట్లో ఎవరూ లేని సమయంలో మాండ్రు వెంకట ఆనంద్ ఫిర్యాది ఇంటి లోకి అక్రమంగా గా ప్రవేశించి నా కోరిక తీర్చలేకుంటే నిన్ను నీ పిల్లల్ని చంపుతానని బెదిరించి ఫిర్యాది పై తన శారీరాక వాంఛను తీర్చమని అఘాయిత్యం చేయడానికి ప్రయత్నం చేశాడు. వెంటనే ఫిర్యాదు నానమ్మ వచ్చి ముద్దాయిని జుట్టు పట్టుకుని ప్రక్కక లాగగా ముద్దాయి అక్కడ నుండి పారిపోయినట్లు, మరల 18వ తేదీ మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయానికి ముద్దాయి ఫిర్యాదు ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ముద్దాయి ఫిర్యాది తన కోరిక తీర్చకపోతే ఎప్పటికైనా ఫిర్యాది పిల్లలను ఫిర్యాదిని చంపుతానని బెదిరించిన విషయంపై రాబడినటు వంటి ఫిర్యాదు పై అప్పటి కొయ్యల గూడెం ఎస్సై కె సతీష్ కుమార్ కేసు నమోదు చేశారు. సదరు కేసులో దర్యాప్తును పూర్తి చేసి ముద్దాయిని అరెస్టు చేసి సదరు కేసులో ఛార్జ్ షీట్‌ను కోర్టులో ఫైల్ చేశారు. ఈ కేసులో వాదోపవాదాలను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చింతమనేని రమేష్ వాదనలు వినిపించిన నేపథ్యంలో ముద్దాయిలకు శిక్ష విధించినారు.

ఈ కేసులో సాక్షులను కోర్ట్ లో ప్రవేశపెట్టిన అధికారులు పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు , పోలవరం ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు, కొయ్యల గూడెం ఎస్ఐ చంద్ర శేఖర్, మోనటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు , కోర్ట్ మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ 1294 కె .ఎస్.ఎన్.మూర్తి , కోర్ట్ మోనటరింగ్ సెల్ సిసిలీ , ఏ ఎస్ ఐ రుక్మందనరావు రావు, కోర్టు మహిళా కానిస్టేబుల్ 600 హేమలత సాక్షులను సకాలంలో సాక్షులను ప్రవేశపెట్టి న్యాయమూర్తులు వారి వద్ద ప్రవేశపెట్టి సాక్ష్యం ఇప్పించిన నేపథ్యంలో ముద్దాయిలకు శిక్ష విధించారు. పై కేసులో ముద్దాయి కి శిక్ష విధించడంలో ప్రతిభ కనపరిచినటు వంటి అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# గుర్తు తెలియని వ్యక్తుల అసభ్యకర స్పర్శను బాలికలు గుర్తించాలి



**మొగల్తూరు,మేజర్ న్యూస్:** మండలంలోని కుక్కలవారి తోటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రంలోని విద్యార్థులకు శుక్రవారం బాడ్ టచ్,గుడ్ టచ్ అనే అంశంపై అవగాహన సదస్సును నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిల్లల కోసం నల్సా న్యాయ సేవలు పథకం పై అవగహన కల్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ప్యానల్ లాయర్ సి.హెచ్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ బాలికలు గుర్తు తెలియని వ్యక్తులు అసభ్యకరమైన స్పర్శను గుర్తించి తల్లిదండ్రులకు లేదా పాఠశాల ఉపాధ్యాయులకు తెలియ జేయాలి అని వివరించారు. మరో ప్యానల్ లాయర్ కోప్పర్తి శిరీష మాట్లాడుతూ ముఖ్యంగా బాల బాలికలు ఎక్కువగా ఫోన్ చూడడం వల్ల అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గుడ్‌టచ్ బాడ్‌టచ్ అనే అంశంపై క్షుణ్ణంగా తెలిపారు. 2024 లో ఏర్పడిన పిల్లల కోసం మానసిక చాలెంజ్డ్ పిల్లలకోసం నల్సా న్యాయ సేవల పథకం,ఎక్కడైనా పిల్లలు ఒంటరిగా కనిపించిన వారిని గుర్తించి వారికి న్యాయ సహాయం అందించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. మానసిక ఆరోగ్యంతో బాధపడుచున్న వారిని గుర్తించి వారిని రీహాబిలిటేషన్ కేంద్రాలకు పంపవచ్చునని ఈ పథకాలు వివరిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు ఎం.విజయ కుమార్, డి.వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ నర్సింహచార్యులు, విటి శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్రీడారంగంలో కూడా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే రోషన్ కుమార్



**చింతలపూడి ,మేజర్ న్యూస్ :** చింతలపూడి నియోజకవర్గాన్ని క్రీడారంగంలో కూడా అభివృద్ధి చేయడానికి బాటలు వేస్తున్నామని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు.చింతలపూడి గవర్నమెంట్ హైస్కూల్ లో నిర్మాణం దిశలో సగం లో నిలిచిపోయిన క్రీడా వికాస్ కేంద్రం పూర్తి చేయడానికి ఎమ్మెల్యే రోషన్ కుమార్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎంతోమంది జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి క్రీడాకారులను అందించిన చింతలపూడి ,పరిసర ప్రాంత క్రీడా మైదానాల అభివృద్ధికి తన వంతు కృషి చేయాలనే సంకల్పంతో శాప్ చైర్మన్ ఎ.రవి నాయుడుతో శుక్రవారం చర్చించారు.చింతలపూడిలో నిర్మాణ దశలో నిలిచిపోయిన ఇండోర్ స్టేడియంలో , ఇతర క్రీడా మైదానాలను వచ్చేవారం రోజుల్లో సందర్శించి అవసరమైన వనరులు సమకూర్చుటానికి రాష్ట్ర శాప్ చైర్మన్ ఎ.రవి నాయుడు చింతలపూడి నియోజకవర్గంలో పర్యటించనున్నారు.

## కాపు సంఘం నాయకునికి పలువురు పరామర్శ



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మండల కాపు సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి బాబ్జి అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్నారు.శుక్రవారం రాయపేటలో ఆయన నివాసంలో కాపు సంఘం జిల్లా నాయకులు చిన్నమిల్లి వెంకట రాయుడు,కౌన్సిలర్ కోటిపల్లి సురేష్, చెన్నా రమేష్,కావలినాని, బల్లవాసు,మల్లిపూడి చిన్నబాబు తదితరులు పరామర్శించారు.

## స్వర్ణాంధ్రలో పైతాన్ వర్క్ షాప్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపురంలో గలస్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో 3రోజుల పైథాన్ వర్క్‌షాప్ 1-రోజు హ్యాకథాన్ వర్క్ షాప్ నిర్వహించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో, డేటా వ్యాలీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ సంస్థ సహకారంతో ఈ వర్క్ షాప్ నిర్వహించారు. విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా విశ్లేషణ,రియల్ టైమ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలలో ప్రాక్టికల్ అనుభవాన్ని అందించారు. విద్యార్థులు ఉత్సాహంగా లైవ్ కోడింగ్ సెషన్స్,మినీ ప్రాజెక్టులు,ఇంటరాక్టివ్ యాక్టివిటీలలో పాల్గొన్నారు.
4వరోజు హ్యాకథాన్ నిర్వహించబడింది.

ఏఐఎంఎల్ విభాగం భవిష్యత్తులో కూడా విద్యార్థులలో ఆవిష్కరణాత్మక ఆలోచన,నైపుణ్యాభివృద్ధి,సాంకేతిక నేర్చుకోలు పెంపొందించే కార్యక్రమాలను కొనసాగిస్తామని డైరెక్టర్ అడ్డాల శ్రీహరి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి.సత్య నారాయణ,ట్రెజరర్ కె.వేంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.గోపిచంద్ ఏఐ అండ్ ఎమ్ ఎల్ విభాగాధిపతి డా. బొమ్మ రామ కృష్ణ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎంపీపీ సోనీ



**నరసాపురం,మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ మొగల్తూరు ప్రాజెక్ట్ పరిధిలోని లెనిన్ హైస్కూల్‌లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మైలాబత్తుల సోని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. సీడీపీఓ బి.ఊర్మిళ మాట్లాడుతూ బాలల హక్కులు, సాధికారత, బాలికలు ఆకర్షణలకులోను కాకూడదని, భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించాలన్నారు.విద్యలో రాణించాలి ఎంపీడీవో వీరభద్ర రావు,ఎంఈఓ పుష్ప రాజ్యం లు మాట్లాడుతూ దేశభివృద్ధికి బాలికల చదువు చాలా ముఖ్యం అని అన్నారు.

చదువుకున్న బాలిక సమాజానికి వెలుగునిస్తుంది అని వారన్నారు.వైస్ చైర్పర్సన్ కే. నాగిని ఆడపిల్లల పుట్టుక పట్ల తల్లితండ్రులు ధోరణి మారాలి అన్నారు. మండలంలోని అన్ని హైస్కూల్స్ ఎస్సెయ్ రైట్టింగ్,వ్యకృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.బెస్ట్‌సెలెక్ట్ చేసి 1,2,3 బహుమతులు ప్రజాప్రతినిధులు ,అధికారులు అందజేశారు.

ఈకార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెద్దిరాజు,ఐసీడీస్ సూపర్వైజర్ ఎన్ పద్మావతి, సి హెచ్ దుర్గా భవాని, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంస్, ఆశా వర్కర్స్, జిఎంస్కెస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి చూపు విషయంలో అత్యంత శ్రద్ధ అవసరం



### – ప్రిన్సిపాల్ కొల్లి వేంకటరామ సూర్యనారాయణ

**పెనుగొండ, మేజర్ న్యూస్:** సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అన్న సూక్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరికి కంటి చూపు విషయంలో అత్యంత శ్రద్ధ అవసరమని, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మరియు పితాని వెంకన్న జూనియర్ కళాశాల (ఎయిడెడ్) ప్రిన్సిపాల్ కొల్లి వేంకటరామ సూర్యనారాయణ అన్నారు.రాజవల్లి రాధారమణ్ లయిన్స్ కంటి ఆసుపత్రి, పాలకొల్లు వారిచే స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,పితాని వెంకన్న జూనియర్ కళాశాల (ఎయిడెడ్) లో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించిన సందర్భంగా కంటి సమస్య ఉన్న వారు ఎవరూ దానిని ఉపేక్షించరాదని విద్యార్థులకు తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి, సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డా.కలిదిండి రామచంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్ లు, వైద్యశిబిరాన్ని సందర్శించి మేనేజర్ ఎ.లక్ష్మీపతిరాజు,వైద్య సిబ్బంది లకు అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సత్య శ్రీనివాస్,కె సోని కుమారి, జె రాంబాబు, టి సూర్యనారాయణ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్,ఫోక్సో చట్టాలపై అవగాహన : ఎస్సై క్రాంతి కుమార్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పోక్సో, సైబర్ క్రైమ్ పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని ఎస్ఐ క్రాంతికుమార్ సూచించారు. శుక్రవారం మండ లంలోని బర్రింకల పాడు గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలు ఫోక్సో చట్టాలపై, శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంపొందించుకుంటే నేరాలను నియంత్రించవచ్చని సూచించారు. ప్రతి విద్యార్థి చట్టాలను తెలుసుకుని గ్రామీణ ప్రాంతాలలో వివరించాలని ఎస్ఐ క్రాంతి కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### – కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు




**పెనుగొండ, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ పరిపూర్ణ ఆరోగ్యానికి వారి నోటి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, దీనికి సంబంధించి పంటి సంబంధించిన చిగుళ్ళ వాపు, దంతక్షయం వంటి వ్యాధులు రాకుండా సరియైన పద్ధతులు పాటించాలని, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,పితాని వెంకన్న జూనియర్ కళాశాల (ఎయిడెడ్) సెక్రటరి,కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విష్ణు దంత వైద్యకళాశాల భీమవరం వారిచే స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ,పితాని వెంకన్న జూనియర్ కళాశాల (ఎయిడెడ్) లో విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 600 మంది విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి, 135 మంది విద్యార్థులకు చికిత్స అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి, సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డా. కలిదిండి రామచంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్ ఉపాధ్యక్షులు నూలి లక్ష్మణస్వామి, జాయింట్ సెక్రటరీలు సూర్నీడి రామ కోటేశ్వరరావు,పెన్మత్స వెంకట సుబ్రహ్మణ్యంరాజు,తదితర సభ్యులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గించడం అన్ని వర్గాలకు వరం



– సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌పై ర్యాలీ : ఎమ్మెల్యే బాలరాజు

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** జీఎస్టీ తగ్గింపు అన్ని వర్గాల వారికి వరమని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. జీలుగుమిల్లిలో గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ఆయన మోటార్ సైకిల్ పై ర్యాలీ చేశారు. స్థానిక జగదాంబ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జాతీయ రహదారి మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్లోజీఎస్టీ వ్యవస్థ దేశ ఆర్థిక అభివృద్ధికి కీలకం అన్నారు. ప్రజలు, వ్యాపారులు పన్ను చెల్లింపులో పారదర్శకత పాటించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలం మరింత పెరుగుతుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరు తగ్గిన జీఎస్టీ ఫలాలను పొందాలని సూచించారు. జీఎస్టి తగ్గించి సుపరిపాలన అందిస్తున్న ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు చాక్రాతి ప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు పద్దం వెంకట కృష్ణ, సీమకుర్తి శ్రీనివాస్, గుడెల్లి లక్ష్మీనారాయణ, బందారు అనిల్, కోలా మధు,టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు,ఆర్టీవో ఎస్ ఎస్ రంగనాయకులు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి గోపాల్, అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ అధికారి రసజ్ఞశ్రీ తదితర అధికారులు, జీఎస్టీ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# 19న కె-9 యూత్ సమావేశం

– కాపు యువత పెద్ద సంఖ్య లో పాల్గొనాలి : శ్రీనివాస్,కృష్ణం రాజు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఏజెన్సీ మెట్ట ప్రాంతంలోని కాపు సామాజిక వర్గం లో మరిత ఐక్యత, చైతన్యం కోసం కె.9 పేరు తో ఏర్పాటైన కాపు సంక్షేమ సంఘం ద్వారా పలు సేవా, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన సంగతి తెలిసిందేనని కె 9 అధ్యక్ష కార్యదర్శులు తొమ్మిదేళ్ల శ్రీనివాసరావు, శీలం కృష్ణం రాజు తెలిపారు. ఆ క్రమం లోనే మరిన్ని కార్యక్రమాల రూప కల్పన చెయ్యాల్సి ఉందని పేర్కొన్నారు. అసోసియేషన్ వి భాగమైన కాపు యూత్ సమావేశం ఈ నెల తేదీ 19 వతేదీ ఆదివారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో "కె 9యూత్ మీట్ పేరుతో ఏర్పాటు చేసినట్టు శుక్రవారం వక ప్రకటన లోతెలిపారు.కె -9 యువత అధ్యక్షులు బాదరాల నరేష్ నాయుడు నేతృత్వంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9గంటలకు స్థానిక రోటరీ క్లబ్‌లో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రగతి కాముకులైన కాపు సోదరులు,ముఖ్యంగా కాపు యువతీ యువకులు, మిత్రులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనివిజయ వంతం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కె9 గౌరవ అధ్యక్షులు ప్రముఖ ఆడిటర్ రొటేరియన్ దాకారపు కృష్ణ, ప్రముఖ వైద్యుడు దుట్టా శివ శంకర్ కె9 ఇతర విభాగాల అధ్యక్షులు ముఖ్యనేతలు హాజరు కానున్నారని వివరించారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



**నరసాపురం రూరల్ ,మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవ సాయంతో అధిక దిగు బడులు సాధిం చవచ్చని మం డల ఇంచార్జ్ ఎస్. మాధవి అన్నారు.శుక్రవారం మండలం లోని గొంది గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో రైతులు జీవన ఎరువులను దోమ,పొద,తాటకు తెగులు, మెడ వెరుపు తెగులకు డ్రోన్ ద్వారా స్ప్రే చేశారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వైపు రైతుల మొగ్గు చూపుతు న్నారన్నారు. డ్రోన్లతో పిచికారీ చేయడం వల్ల సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ ప్రేమ లత తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి నిరసనగా ర్యాలీ



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కార్యచరణలో భాగంగా పాలకొల్లు తహసిల్దార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు,.సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ మీద జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకకవర్గం ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పసల బోసు మాదిగ ఎంపీఎస్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాందా బాబు మాదిగ , ఉల్లంపర్తి ప్రకాభకర్ మాదిగ పట్టణ ఇంచార్జి శేఖర్ బాబు మాదిగ, కార్యక్రమంలో ఎం ఎస్ పి నియోజకవర్గ అధ్యక్షులు ఉల్లంపర్తి ప్రకాభకర్ మాదిగ మాట్లాడారు. జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి రాజ్యాంగం పై దాడిగా అభివర్ణించారు.పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రంలో అన్ని తహసిల్దార్ లకు వినతిపత్రం అందించాము అని తెలిపారు. దాడి చేసిన లాయర్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ విషయం పై ఈనెల 23న మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఛలో అమరావతి నిర్వహించడం జరుగుతుంది అని హెచ్చరించారు. కార్యక్రమం లో. ఎమ్మార్పీఎస్ పాలకొల్లు వర్కింగ్ ప్రెసిడెంట్ తవిటికి ఇజ్రాయెల్ మాదిగ. ఎం ఎస్ పి పాలకొల్లు నియోజకవర్గ గౌరవధ్యక్షులు లక్కవరపు శ్రీను మాదిగ.అధ్యక్షులు సిద్ధుల గాంధీ మాదిగ...పాలకొల్లు ఉపాధ్యక్షులు ఖండవల్లి శేఖర్ మాదిగ.పాలకొల్లు పట్టణ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఒరిగేటి వరుణ్ మాదిగ. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్కవరపు యేసు మాదిగ..సీనియర్ నాయకులు కొండేటి వరదరాజు మాదిగ. బీసీ నాయకులు శిడగం రవి సనమండ శాస్త్రి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.5 కోట్లతో పాలమూరు-నౌడూరు రహదారి అభివృద్ధి



– ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పాలమూరు నుండి నౌడూరు వరకు ప్రధాన రహదారి అభివృద్ధి పనులు రూ. 2.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్లు మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రకటించారు.శుక్రవారం పెనుమంట్ర మండలంలోని పాలమూరులో "పల్లె పల్లెకు పితాని" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గ్రామ ప్రజలతో, అధికారులతో కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని త్రాగునీటి సమస్య పరిష్కారానికి రూ.20 లక్షలతో ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు, ఇప్పటికే నియోజకవర్గంలో 75కు పైగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పాలమూరు గ్రామంలో కూడా లో వోల్టే సమస్యను కూడా పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు.అలాగే హరిజన స్మశాన వాటికకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు చెప్పారు. డ్రైనేజీ, సీసీ రోడ్లను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏఐజి హాస్పటల్ వైస్ చైర్మన్ రాముతో ఎమ్మెల్యే రోషన్ భేటీ



**హైదరాబాద్ / జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** హైదరాబాద్‌లో ఏఐజి హాస్పిటల్ వైస్ చైర్మన్ పివిఎస్ రామును ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

## 'సుప్రీం' చీఫ్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి అనాగరికం



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడి అనాగరికమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు అన్నారు.శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో చీఫ్ జస్టిస్ గా ఉన్న గవాయిపై కుట్రపూరితంగా దాడి చేశారన్నారు.

మతం ముసుగులో ఈ దాడి చేశారని, కేంద్ర ప్రభుత్వం స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే ఈ దేశం పరిస్థితి ఏమిటని, సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలని వారన్నారు. జస్టిస్ గవాయ్ మానవతా దృక్పథంతో వదిలేసినప్పటికీ పోలీసులు, కేంద్ర ప్రభుత్వం సుమోటో గా కేసు నమోదు చేసి ఆ వ్యక్తిని అరెస్టు చేసి శిక్షించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులునియోజకవర్గ అధ్యక్షులు కారుమంచి అశోక్ మాదిగ, అధ్యక్షులు తెన్నేటి శేఖర్ బాబు మాదిగ,సీనియర్ నాయకులు గరికిపూడి జేమ్స్ మాదిగ,టౌన్ అధ్యక్షులు కొడమంచిలి దాసు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలం శ్రీను మాదిగ (ఎన్నార్)ఇెట్టెం వరప్రసాద్ మాదిగ,జిల్లా మహిళా అధ్యక్షురాలు మాదిగ, మొగల్తూరు మండల అధ్యక్షులు రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సొసైటీ సభ్యులు అందుబాటులో ఉండాలి



– మత్స్యపురి పరపతి సంఘం ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే అంజిబాబు

**వీరవాసరం,మేజర్‌న్యూస్** : వీరవాసరం మండలం మత్స్యపురి సొసైటీ బ్యాంక్‌లో గత పాలకులు కంచె చేనును మేసినట్లుగా అవినీతికి పాల్పడ్డారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శుక్రవారం ది మత్స్యపురి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా పుప్పాల వీరవెంకట నరసింహారావు, డైరెక్టర్లుగా కత్తుల పద్మారావు, చింతపల్లి వెంకటేశ్వరరావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇప్పుడు కొత్తగా బాధ్యతలు చేపడుతున్న పాలకవర్గ సభ్యులుముళ్ళకంచెపై కూర్చుంటున్నారని, గతంలో ఈ బ్యాంక్ చైర్మన్ రూ 2కోట్లతో అవినీతికి పాల్పడ్డారన్నారు.ఇది రైతుల బ్యాంక్ అని, ఆలోచనతో నడిస్తేనే బ్యాంక్ లు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. కక్ష సాధింపు లేకుండా ఐకమత్యంతో రైతులకు అందుబాటులో ఉంటూ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని,సొసైటీ బ్యాంక్ సభ్యులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.

– కర్ర పట్టుకుని వచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యేదే –

మత్స్యపురి గ్రామంపై కర్ర పట్టుకుని యుద్ధానికి వచ్చిన ఘనత ఒక ఎమ్మెల్యేకే దక్కుతుందని, నాయకుడే కర్ర పట్టుకుని రావడం ఏమిటి అని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భారతదేశంలో ఒక ఎమ్మెల్యే కర్ర పట్టుకుని యుద్ధానికి రావడం ఎక్కడ లేదని,కక్షలు ఉంటే మాట్లాడుకోవాలే గాని కర్రలు పట్టుకుని రావడం సరికాదన్నారు.అందుకే ఆ ఎమ్మెల్యేను ఈ గ్రామస్థులు ఓడించారని,అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని అన్నారు. మన ప్రభుత్వంలో కక్ష సాధింపులు ఉండవని, అంతా ఐకమత్యంతో రైతులకు సేవా చేయాలన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరిని గుర్తించి పదవులను అందిస్తున్నామని, పదవులు ముఖ్యం కాదని, భాధ్యత యుతంగా చేయడమే ముఖ్యమన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అండ : ఎమ్మెల్యే చింతమనేని





**పెదవేగి,మేజర్ న్యూస్** : పేద బడుగు బలహీన వర్గాల తో పాటు అన్ని వర్గాల వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.ఆపదలో అపన్న హస్తము అందిస్తూ దెందులూరు నియోజకవర్గంలో అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న పలువురికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చింతమనేని సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు కొండంత అండ టిడిపి

– ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు కొండంత ధైర్యాన్నివ్వడమే తక్షణ కర్తవ్యంగా తెలుగుదేశం పార్టీ తొలినుండి ఆచరిస్తూ వస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. పార్టీ సభ్యత్వాలతో కలిగే మేళ్ళు ఎంతో గొప్పవని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి శుక్రవారం బిజీబిజీగా గడిపారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని, నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారుల ను ఆయన ఆదేశించారు. ఇదేసమయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన స్థానిక 39వ డివిజన్‌కు చెందిన టిడిపి కార్యకర్త మిండల చిన్నయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బడేటి చంటిని కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వం కలిగిన చిన్నయ్య మృతిచెందడంతో ఆయన భార్య మిండల వెంకటేశ్వరమ్మ బ్యాంక్ ఖాతాకు ప్రమాద బీమా కింద రూ.5 లక్షల రూపాయలు జమకావడంతో ఆమె ఎమ్మెల్యే చంటిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్,డివిజన్ ఇంచార్జ్ పలివేల లవ కిషోర్, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : స్థానిక శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా ఆలయ నిర్మాణ కర్త భవిరిశెట్టి మురళి కృష్ణ,పద్మ కుమారి దంపతుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆదిత్య మిశ్రాపూజకార్యక్రమాలు జరిపించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి విచ్చేశారు.

## దీపావళి బాణ సంచా షాపులకు అనుమతి తప్పనిసరి



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్** : మండలంలో దీపావళి క్రాకర్స్ విక్రయించాలంటే తప్పనిసరిగా సంబంధిత అధికారులతో అనుమతులు తీసుకోవాలని జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. దర్భ గూడెం గ్రామంలోఓ వ్యక్తి ఫైర్ క్రాకర్స్ ను అక్రమంగా తన షాపులో పెట్టుకొని రహస్యంగా విక్రయిస్తుండడంతో అతనిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని క్రాకర్స్ విక్రయించతలసిన వ్యాపారస్తులు తగిన పత్రాలతో అనుమతులు తీసుకోవాలని లేనిపక్షంలో సంబంధిత వ్యక్తులపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీ కృష్ణదేవరాయులు వర్ధంతి వేడుకలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్** : స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ వద్ద శ్రీ కృష్ణదేవరాయ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకట రత్నం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా శ్రీకృష్ణదేవ రాయలు వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు సమర్పించారు.

ఈ సందర్భంగా యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ రాయల పాలనలో సకల జనులు సుఖసంతోషాలతో రోజూ పండుగలా ఉండేవారని అన్నారు.ఈ కార్యక్రమంలో యు కెఎస్‌సి గవర్నర్ పెనుమాక రామ్మోహన్,జిల్లా కాపు సంఘం అధ్యక్షులు చినిమిల్లి వెంకట్రాయుడు,నియోజక వర్గం కన్వీనర్ వంగా నరసింహరావు, యుకెఎస్‌సి కానూరి ప్రభాకర్,సెక్రటరీ గుండుమోగుల వీరాస్వామి,కొట్టి భాస్కరరావు,విస్సా సుబ్బారావు, బోనం మునసబు,రాయల కీర్తి ప్రతిష్టలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండెల పణి,రాయి సూరిబాబు, కొండ్రెడ్డి సూరిబాబు,చెవాకుల నరేష్, మంగిన సాయి, పశ్యవుల రవి కుమార్, జక్కంపూడి మదన్, కర్రా నరసింహరావు మండెల రజనీ,పద్మాజీరావు, పోలీస్ నాయుడు,పద్మనాభం, పూళ్ళనాయుడు,రావి చార్వాక్,మామిడిశెట్టి శ్రీనివాస్,సంగినీడి చినబాబు, యడ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# డిఎల్‌పిఓపై పరువు నష్టం దావా : మల్లవరం సర్పంచ్ సుజాత



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్** : తమ కుటుంబం మూడు తరాలుగా సర్పంచులుగా కొనసాగుతూ ఉన్నదని, పంచాయతీలో ఇతరుల కాలంలో చెల్లించిన బిల్లులు మేము చెల్లించినట్లుగా చూపించి మా కుటుంబాన్ని, మా కుటుంబానికి ఉన్న పరువును దిగజార్చే విధంగా ప్రకటనలు ఇచ్చిన డివిజనల్ పంచాయతీ అధికారి కిరణ్మయిపై పరువు నష్టం దావా వెయ్యబోతున్నట్లు మల్లవరం సర్పంచ్ సంధి సుజాత తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 12-4-21,7-5-21 ఈ తేదీలలో పంచాయతీకు సంబంధించిన కొంత నిధిని డ్రా చేశారని ఆ సమయానికి తాను సర్పంచిగా ఎన్నికైనప్పటికీ చెక్ పవర్ రాలేదని వాటిని మేము వినియోగించినట్లు డిఎల్పిఓ తెలిపారని అన్నారు. తాను తీసుకున్న అన్ని నిర్ణయాలకు పంచాయతీ పాలకవర్గం ఆమోదం మేరకే జరిగిందని అన్నారు. కొంతమంది ఒత్తిడి చేసి తనను తన కుటుంబాన్ని అప్రతిష్ఠ పాలు చేయడానికి డిఎల్‌పిఓ పై ఒత్తిడి తెచ్చి షోకాస్ నోటీసులు ఇప్పించారని తాను భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే షోకాజ్ నోటీస్‌కు వివరణ ఇచ్చానని అన్నారు. తన వైపు న్యాయం ఉందని ఎవరి ఒత్తిళ్లకు లొంగేది లేదన్నారు. తమ పదవీకాలంలో రూ.31 లక్షల 82 వేలు పంచాయతీలో చేపట్టిన వివిధ పనులు,జీతభత్యాల కోసం ఖర్చు చేశామని,ఇదంతా బోర్డు సభ్యుల ఆమోదం మేరకే జరిగిందన్నారు. డిఎల్పిఓ వైఖరిపై జిల్లాపంచాయతీ అధికారికి,అవసరమైతే పంచాయతీరాజ్‌శాఖ మంత్రి,ముఖ్య మంత్రిగా దృష్టికి కూడా తీసుకువెళ్తామని సర్పంచ్ తెలిపారు.

# పేకాట స్థావరంపై దాడి : నలుగురి అరెస్టు

**పెదవేగి,మేజర్‌న్యూస్** : మండలంలోని పెదవేగి గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 34వేలు నగదు పెదవేగి సీఐ సిహెచ్.రాజశేఖర్ స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,నూజివీడు డిఎస్పి కెవివి ఎన్ వి ప్రసాద్ ఆదేశాల మేరకు, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యల భాగంగా పెదవేగి సీఐ సిహెచ్. రాజశేఖర్‌కి రాబడిన సమాచారం పై పోలీసులు పెదవేగి గ్రామములో పేకాట స్థావరంపై అకస్మాత్తుగా దాడి నిర్వహించారు. ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నివారణ కొరకు మారుమూల ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు, పేకాట కోడి పందాలు ప్రజల జీవితాలపై దుష్ఫలితాలు కలిగిస్తాయి అని, మద్యం అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని డయల్ 112 కు గాని దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు

# అభివృద్ధి పనులు తమ దృష్టికి రావడంలేదు : ఎంపిటిసిలు





**ఇరగవరం,మేజర్ న్యూస్** :మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మండలభివృద్ధి కార్యాలయంలో జరిగింది.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని కార్యకలాపాలు, అభివృద్ధి, ప్రజా సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరిగిన తమ దృష్టికి రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మండలంలో పలు చోట్ల పదవులకు రాజీనామాలు చేసినా వాటిని ఏమోదించకుండా కాలయాపన చేయడం వెనక కారణాలు ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి ఎంపీడీఓ ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీనామాలు సంబంధిత అధికారులకు నివేదిక సమర్పించినట్లు చెప్పారు. దీనిపై ఉన్నంతధికారుల ఆదేశాలుఅనుసరించి తదుపరి చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. హౌసింగ్ ఇంజనీర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 1190మంది లబ్ధిదారులకు వివిధ స్టేజిల్లో ఇళ్ల నిర్మాణం సొమ్ము జమ చేసినట్లు చెప్పారు. రోడ్లు, ఇల్లాస్థలాలు, అంగన్వాడీ, వైద్య ఆరోగ్యం, ఎలక్ట్రికల్, విద్య, తదితర అధికారులు సంబంధిత అభివృద్ధి కార్యకలాపాల పనితీరు వివరించారు.మండల పరిషత్ అధ్యక్షులు కొప్పిశెట్టి అలివేలు మంగతయారు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల తహసీల్దార్ ఎమ్. సుందర్రాజు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు,అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవ వేడుకలు

– సేంద్రీయ పద్ధతిలో పెరటి పంటలు సాగు చేయాలి



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్ :** మోండలేజ్ కంపెనీ వారి సహకార ముతో అప్రో యాక్షన్ ఫర్' ఫుడ్ ప్రొడక్షన్ ' సంస్థ చే అంతర్జాతీయ గ్రామీణ మహిళ దినోత్సవ కారక్రమఓ జరిగింది.కోకో లైఫ్ సామాజిక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ద్వారకాతిరుమల మండలం స్థానిక తిరుమలంపాలెం గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఉద్యానశాఖ అధికారి అమర్ నాథ్, ప్రకృతి వ్యవసాయ మోడల్ ట్రైనర్ కె.వెలకటలక్ష్మి, మొండలేజ్ ఎగ్జిక్యూటివ్ మనోజ్ రెడ్డి,అప్రో ప్రాజెక్ట్ మేనేజర్ పి.విజయప్రసాద్, అప్రో సిబ్బంది హాజరయ్యారు. విచ్చేసినముఖ్య అతిథులు మాట్లుడుతు మారుతున్న వాతవరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు కొనసాగించాలని, మార్కెట్లో లభించే కాయగూరలు, పండ్లకు బదులుగా సేంద్రియ పద్ధతి ద్వారా ఇంటివద్ద పెరటి మొక్కలు సాగు చేయడం చేపట్టి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అలాగే ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, కోకో రైతులు, వ్యవసాయ కూలీలు,కేర్ టేకర్స్,ఇతర స్టేక్ హెూల్డర్స్ సుమారు వందమంది ఈ కార్యక్రమమకి హాజరయ్యారని ప్రాజెక్ట్ మేనేజర్ పి.విజయ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సాక్షి యాజమాన్యంపై అక్రమ కేసులకు ప్రెస్ క్లబ్ నిరసన



పాలకొల్లు, మేజర్ న్యూస్ : సాక్షి యాజమాన్యంపై, ఎడిటర్ ధనుంజయరెడ్డి పై అక్రమ కేసులు పెట్టడం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న కక్ష సాధింపు చర్యలకు నిరసనగా పాలకొల్లు ప్రెస్ క్లబ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి డిప్యూటీ తహసీల్దార్ నున్నబోయిన దుర్గ కు వినతిపత్రం అందజేసారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకట రమణ, కార్యదర్శి ఎంఎన్వి సాంబశివరావు, కోశాధికారి తోట త్రిమూర్తులు, ఎపియుడబ్ల్యు మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.టి వెంకటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# క్రైస్తవులపై జరుగుతున్న దాడులు అరికట్టాలి





**– ఏఐసీసీ అధ్యక్షులు జాన్ బెన్నీ లింగం**

**ముదినేపల్లి, మేజర్ న్యూస్ :** క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు జాన్ బెన్నీ లింగం కోరారు. ముదినేపల్లిలో క్రిస్టియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జీసస్ క్రైస్ట్ ప్రేయర్ హాల్లో దైవ సేవకుల కు మేలుకొలుపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాన్ బెన్ని మాట్లాడుతూ క్రైస్తవులందరు ఐక్యంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సేవ చేస్తున్న పాస్టర్లను చిన్నచూపు చూస్తున్న బడా బాబులు అవమానకరంగా ప్రవర్తించడం శోచనీయమన్నారు. కార్పొరేట్ పాస్టర్లు డబ్బులకు పరిమితమై ఆత్మలను పట్టించుకోవడం లేదన్నారు. దైవ సేవకులకు రావలసిన 13 నెలల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఏపీసిపిఏ అధ్యక్షులు ఎండి ఇస్మాయేల్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో క్రైస్తవులకు అండగా ఉంటామని చెప్పే రాజకీయ పక్షాలు నేడు వెన్నుచూపుతున్నాయన్నారు. త్వరలో చేపట్టే నిరసన కార్యక్రమాల్లో క్రైస్తవులు , పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యేవేలు రాజు , రాజ్ కుమార్ , కోఆర్డినేటర్ సతీష్ కుమార్ , ప్రతినిధులు ముత్యాల జయరాజు , జోసఫ్ , నాయకులు పాల్గొన్నారు.

## దీపావళి దుకాణాల ప్రాంతాన్ని పరిశీలించిన ఆర్డీవో దాసిరాజు



**నరసాపురం,మేజర్ న్యూస్:** దీపావళి సందర్భంగా స్థానిక నక్లెస్ రోడ్లో ఏర్పాటు చేయబోయే దుకాణాల ప్రాంతాన్ని ఆర్డిఓ దాసిరాజు అధికారులతో కలిసి పరిశీలించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కో దుకాణానికి 15 అడుగులు చొప్పున కేటాయించాలని, దుకాణాల మధ్య పది అడుగుల ఖాళీ స్థలం ఉంచాలన్నారు. ప్రమాదాలు జరగకుండా డ్రమ్ములలో వాటర్ నింపుకోవాలని, ధూమపానం చేసేవారు అటు ప్రాంతం వైపు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు కావలసిన ఏర్పాట్లను చేయాలన్నారు. తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, పట్టణ సీఐ యాదగిరి, ఆరై సురేఖ, వీఆర్వో హరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 22న సిపిఐ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ముట్టడి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ఈనెల 22వ తేదీ న సిపిఐ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు జీలుగుమిల్లి మండల సిపిఐ కార్యదర్శి కారం దారయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన జీలుగుమిల్లిలో విలేకరులతో మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గం పరిధిలో పోడు భూములకు పట్టాల ఇవ్వాలని,నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నిర్వాసితులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొవాలని దారయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కొప్పుల నాగరాజు, ఒర్సు శ్రీను, వాడే రామారావు, కారం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర రక్షణ గోడ నిర్మాణంలో నాణ్యత పాటించాలి : సిపిఎం బలరాం



**నర్సాపురంరూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని పెదమైనవాని లంక లో సముద్రపు కోత నివారణకు చేపట్టిన రక్షణ గోడ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సిపిఎం రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు బి.బలరాం డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ పార్టీ నాయకులు నిర్మాణ పనులను పరిశీలిం చారు.ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ నిర్మాణానికి నాసిరకం రాళ్ళను వినియోగిస్తున్నట్లు స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఈ పనులకు 2022లో శంకు స్థాపన చేసినప్పటికీ ఇప్పటికీ 20శాతం పనులు కూడా పూర్తి కాలేదని తెలిపారు. మొగల్తూరు, నరసాపురం మండలాల్లో సముద్ర తీరప్రాంతం 19 కిలోమీటర్ల మేర ఉందన్నారు. అయితే ప్రస్తుతం ఒక కిలోమీటరు మాత్రమే రక్షణ గోడ పనులు జరుగుతున్నాయన్నారు.మిగిలిన 18 కిలోమీటర్లు కూడా రక్షణ గోడ నిర్మాణానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు,మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్ రావు, గ్రామ కమిటీ సభ్యులు తిరుమాని వెంకటేశ్వరరావు, తిరుమాని రామకృష్ణ, తిరుమాని ఏడుకొండలు, శంకరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రం హాస్పిటల్ ఆధ్వర్యంలో ట్రామా అవగాహనా ర్యాలీ





**– ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి కె.పి.ఎస్.కిషోర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రపంచ ట్రామా దినోత్సవం సందర్భముగా రోడ్ స్టేఫ్టీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.పి.ఎస్. కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం కారణంగా చనిపోతే, పోయేది ఒక ప్రాణం మాత్రమే కాదు ఒక కుటుంబం రోడ్డున పడుతుందని మనం జాగ్రత్తగా నడిపిని మరొకరి నిర్లక్ష్య దోరణి ప్రమాదానికి కారణం కావచ్చు అని నిర్ధేశించిన ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ అందరూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. హైవేను అనుకొని వున్న ఆశ్రం హాస్పిటల్ ద్వారా రోడ్డు, ప్రమాదం సమయంలో ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్ను, ర్యాపిడ్ ట్రామా రెస్పాన్స్ టీమ్ను ఏర్పాటుచేసి క్షతగాత్రులకు సరైన మెరుగైన వైద్య సేవలు అందజేయాలని కోరారు. ఆశ్రం హాస్పిటల్, సి.ఇ.ఓ డా.కె.హనుమంతరావు మాట్లాడుతూ అవగాహన కల్పించడం మా బాధ్యతని తప్పకుండా ఎస్.పి సూచనల మేరకు ర్యాపిడ్ ట్రామా టీమ్ను ఏర్పాటుచేస్తామని గత 25 సంవత్సరాలు ఎంతోమంది క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందజేయగలిగామని తెలిపారు. ఆశ్రం హాస్పిటల్లో ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డా.ప్రణయ్ మాట్లాడుతూ 'గోల్డెన్ అవర్' సమయంలో చికిత్స అందించడం చాలా అవసరమని తద్వారా తలకు తగిలిన దెబ్బలకు కాని, ఎముకలు విరిగినప్పుడుగాని కడుపుకు తగిలే గాయాలకు కాని శస్త్ర చికిత్స అందించి సరైన సమయంలో సరైన వైద్యం అందజేయవచ్చని అన్నారు. ఈ ర్యాలీ ఆశ్రం హాస్పిటల్ నుండి మొదలై పాతబస్టాండ్, జ్యూట్ మిల్, ఫైర్ స్టేషన్, సత్రంపాడు,వట్లూరు, రెడ్డి మహిళా కళాశాల నుండి కలపర్రు టోలేట్ మీదుగా హనుమాన్ జంక్షన్ చేరి అక్కడి నుండి తిరిగి మరలా ఆశ్రం హాస్పిటలకు తిరిగి రావడం జరిగింది. ఆశ్రం హాస్పిటల్ సిబ్బంది, సెక్యూరిటీ,స్టాఫ్,ఆశ్రం ఆటో డ్రైవర్లు, బైక్ పై వాలంటీర్లు సుమారు 200 పైగా సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్ సి.ఓ.ఓ రాజా రాజన్, మెడికల్ సూపరింటెండ్ డా.కె.శాంతయ్య, డిప్యూటీ మెడికల్ సూపరిం టెండెండ్ డా.హరీష్ గౌతమ్ ట్రామా టీమ్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రం ఆటో యూనియన్, కార్యవర్గ సభ్యులు త్రినాథ్ నేతృత్వంలో ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు. క్రమశిక్షణతో ర్యాలీలో భాగస్వాములైన ఆటో యూనియన్ సభ్యులకు సి.ఇ.ఓ హనుమంతరావు కృతజ్ఞతలు తెలియజేసారు.

# మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీ విగ్రహానికి వినతి




**ఏలూరు,మేజర్ న్యూస్:** సుదీర్ఘకాలంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్రవ్యాప్తపిలుపుమేరకు శుక్రవారం ఏలూరులో మున్సిపల్ కార్మికులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏ.పి.,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ.పి.,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా నవంబర్ 3వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్త నెరవేదిక సమ్మెకు సమయతంగా అవుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 13 న మున్సిపల్ కమిషనర్కి సమ్మె నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26వేలు అమల జరపాలని 12వ పిఆర్సి ప్రకటించి,30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఏ అప్పలరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,జిల్లా కోశాధికారి పి.కన్నబాబు, సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి కిషోర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు బంగారు గురు ప్రసాద్, అంతరాజు కిరణ్,మాడుగుల జగదీష్,బి.నారాయణరావు, బి.బాబి,ఎస్.శ్రీనివాసరావు, అంతరాజు లీలా ప్రసాద్, కాకాని సుబ్బారావు,డి.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు,సిహెచ్.అప్పారావు,సిహెచ్ హరినాథ్, పివి రమణ, బి.గోపి., డి.అప్పారావు, బల్ల దుర్గారావు, కోలా భాస్కరరావు, బేతా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 19న జీఎస్టీ ముగింపు వేడుకలు



**– జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిఎస్టి ప్రచారం ముగింపు వేడుకలలో భాగంగా 'దియా ఫెస్టివల్' కాస్మోపాలిటన్ క్లబ్ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన భీమవరం సూపర్ జీఎస్టీ బెనిఫిట్ బజార్ నందు అక్టోబర్ 19న నిర్వహించుటకు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా 'దసరా టు దీపావళి' వరకు జిల్లావ్యాప్తంగా జిఎస్టీ తగ్గింపు ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదని అన్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎగ్జిబిషన్స్, ర్యాలీలు, సభలు, సమావే శాలు, విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి పెద్ద ఎత్తున జీఎస్టీ తగ్గింపు ద్వారా ఆర్థిక ప్రయోజనాలపై విస్తృతమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అన్నారు. కాస్మోపాలిటన్ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భీమవరం సూపర్ జీఎస్టీ బెనిఫిట్ బజార్ నందు జీఎస్టీ ప్రచారం ముగింపు కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 19వ తేదీన 'దియా ఫెస్టివల్' పేరిట పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని మంత్రులు,రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులకు ఆహ్వాన పత్రాలు అందించాల న్నారు. ఈ మెగా దీపావళి జి ఎస్ టి ఫెస్టివల్ నిర్వహణలో ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు లేకుండా, సజావుగా విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి శైలజ శ్రీ, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి కె.ఎస్.ఎం.యు కృష్ణారావు, జిల్లా టూరిజం అధికారి ఏవి అప్పారావు, డీఈవో ఇ.నారాయణ, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.

## జేసి అభిషేక్కు శుభాకాంక్షలు తెలిపిస ఎన్జిఓ నేతలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ లో ఇటీవల ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అభిషేక్ గౌడను ఎన్జిఓ నేతలు కలిశారు. జేసిని శాలువాతో సత్కరించి పూల మొక్కని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్,కార్యదర్శి నెరుసు వెంకట రామారావు,జిల్లా ఎన్జీజీవోస్ అసోసియేషన్ నాయకులు,మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు జాయింట్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎన్జీవో సంఘ నాయకులని కోరారు.

## హేలాపురి ఉత్సవంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





**ఏలూరు, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలులో భాగంగా సర్.సి.ఆర్.రెడ్డి డిగ్రీ కాలేజీ గ్రౌండ్స్లో శుక్రవారం సాయంత్రం పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన కూచిపూడి నాట్య ప్రదర్శన అహూతులను ఆకట్టుకున్నాయి. జిల్లాపరిషత్ సిఈఓ ఎం.శ్రీహరి, డిఆర్డిఏ పిడిఆర్ విజయ రాజు విద్యార్థినులను అభినందించారు. జెడ్పి సిఈఓ శ్రీహరి, పీడీ విజయరాజు షాపింగ్ ఫెస్టివల్ లో ఏర్పాటుచేసిన షాపులను సందర్శించారు. ప్రతీ రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎగ్జిబిషన్ సందర్శనతో పాటు వినోదాన్ని పంచుతున్నాయి.

## పెనుగొండ ఎస్ వి కేపి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల నమోదు




**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ప్రముఖ పెనుగొండ ఎస్వికెపి డాక్టర్ కె.ఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా పూర్వ విద్యార్థుల నమోదు కార్యక్రమం మండలంలోని మార్టేరు వేదికగా శుక్రవారం చేపట్టారు. దీనిలో భాగంగా మార్టేరు గ్రామంలో నాలుగు రోడ్ల సెంటర్లో పూర్వ విద్యార్థుల నమోదు కేంద్రం ఏర్పాటు చేసి కాలేజీలో ఇంటర్,డిగ్రీ ,పోస్ట్ గ్రాడుయేషన్ కోర్సులు పూర్తిచేసిన అనేకమంది పూర్వ విద్యార్థులు నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు మాట్లాడుతూ కళాశాలలో విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జనవరిలో జరిగనున్న స్వర్ణోత్సవాలలో పాల్గొని జయప్రదం చేసి కళాశాలను వందేళ్ళ ఉత్సవానికి సిద్ధం చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం అపారమైన కృషి పట్టుదల వల్ల కళాశాల స్థాపించి 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి ,పూర్వ విద్యార్థులు రంకిరెడ్డి రామ మోహన్ రావు, కడలి సుబ్రమణ్యం, కర్రి వేణుబాబు, సత్తి సుబ్బన్న రెడ్డి, ఉన్నమట్ల మునిబాబు, ఎన్ కె నాగేశ్వరరావు, అధ్యాపకులు అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థులు, పూర్వ విద్యార్థులు,ప్రముఖులు పాల్గొన్నారు.

# కల్తీ లేని ఆహారాన్ని అందించాలన్నదే లక్ష్యం

**– ఆరోగ్య పరిరక్షణ కరపత్రాన్ని ఆవిష్కరించిన విప్ బొలిశెట్టి**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కల్తీలేని ఆహారం ఆరోగ్య పరిరక్షణ అవగాహన కార్యక్రమం కరపత్రాన్ని క్యాంపు కార్యాలయంలో బొలిశెట్టి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కల్తీలేని ఆహారాన్ని అందించాలన్న కృత నిశ్చయంతో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజా రోగ్య పరిరక్షణ కొరకు అధికారులు పాటుపడుతున్నారని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం నెలకొల్పేందుకు అనునిత్యం అధికారులు అడుగులు కలపాలని ఆయన కోరారు. ఎక్కడబడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేయరాదని అటువంటి వారిపై రూ 10 వేలు చరిమానా విధించబడుతుందని సూచించారు. హెూటల్స్ నందు ఫుడ్ కలర్స్ ను వినియోగించరాదని, టేస్టింగ్ సాల్ట్ వినియోగించరాదని సూచించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ ఎస్ వి నాగేశ్వరరావు, ఎస్సై నాగరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, రామిశెట్టి సురేష్, మట్టా రామకృష్ణ, పాల్గొన్నారు.

## శబరిమలై బయల్దేరిన అయ్యప్ప భక్తులు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** అయ్యప్ప స్వామి భక్త బృందం 41 రోజులు దీక్షబూని కఠోర దీక్షతో శుక్రవారం శబరిమలై బయల్దేరి వెళ్లారు,డాక్టర్ సాధనాల సుబ్బారావు వీరికి పూలమాలవేసి స్వాము లకు వీడ్కోల్ చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా భక్తులు వెళ్లడం విశేషమని పది సంవత్సరాల లోపు ఆడపిల్లలు మాలలు ధరించడం,50 సంవత్సరాలు దాటిన మహిళలు మాల ధారణ చేయడం వారికి ఉన్న భక్తికి నిదర్శనం అన్నారు,

## కిషోర బాలికలు ఆరోగ్యం,చదువుపై శ్రద్ధ వహించాలి : సి.డి.పి.ఓ ఉమ



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** 8వ రాష్ట్రీయ పోషణ మాసో త్సవం ముగింపు వేడుకలు, అంతర్జాతీయ బాలిక దినో త్సవం కార్యక్రమం పాల కొల్లు మండల ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎలమంచిలి మండలం పాలకొల్లు మండలంలోని కిషోరీ బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో విజేతలుగా నిలిచిన వారికి ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ పాల్గొని కిషోర్ బాలికలు ఆరోగ్యం,చదువుపై పై శ్రద్ధ వహించాలన్నారు. పాలకొల్లు మండల ఎంపీడీవో నాగళ్ళ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో టీ. మూర్తి బాబు.ఆరోగ్య విస్తరణాధికారి. గుడాల హరిబాబు ,మండల విద్యా శాఖ అధికారి ఆర్ఎన్ విఎస్ గంగాధర్ శర్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సీతామహాలక్ష్మి ,ఐసిడిఎస్ విస్తరణ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా పోలీసులు, కిషోరి బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు

**– శ్రీఉమా అగస్తేశ్వర స్వామి దేవాలయ పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం**



**భీమవరం,మేజర్ న్యూస్ :** వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో శ్రీఉమా అగస్తేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గ సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్గా దొంగ చింతారావు, సభ్యులుగా వీరవల్లి ఆదిలక్ష్మి, కే వెంకటరావు, గుబ్బల అన్నపూర్ణ, పి దుర్గాదేవి, దిగమర్తి కోటేశ్వరి,లక్ష్మి దుర్గ, చింతా గోపాల స్వామి, శ్రీనివాస ఆచారి ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ కార్తీకమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు సీతారామ లక్ష్మి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవింద రావు (చినబాబు) అన్నారు. కార్యక్రమంలో మత్స్యపురి గ్రామస్థులు, మండల అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఎంపీపీ, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ,రవాణా నిరోధానికి చర్యలు

**– 45 ర్యాపిడ్ మొబైల్ టెస్టింగ్ కిట్ లు అందజేత**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణాలను అరికట్టుటలో భాగంగా ప్రభుత్వం మన జిల్లాకి 45 ర్యాపిడ్ మొబైలు టెస్టింగ్ కిట్స్ ని అందించుట జరిగింది. వాటిని శుక్రవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అందరూ పౌర సరఫరాల ఉప తహశీల్దార్లకు ర్యాపిడ్ కిట్లులను అందజేయడం జరిగిందన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ / రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబందిత పౌర సరఫరాల ఉప తహశీల్దార్లు ర్యాపిడ్ మొబైలు టెస్టింగ్ కిట్లను వినియోగించి తనిఖీ చేయాలన్నారు. రాపిడ్ కిట్ లోని రసాయన ద్రావణాలను బియ్యం పైన చల్లితే బియ్యంలో ఫోర్టిఫీడ్ గుళికలు ఉన్న యెడల అవి ఎరుపు రంగులో మారుతాయని, అలా మారితే పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ / రవాణా అని నిర్ధారణ చేసుకుని పౌర సరఫరాల ఉప తహశీల్దార్లు కేసు నమోదు చేయాలన్నారు. ఇప్పటివరకూ జిల్లాలోని అన్నీ ప్రాంతాల నుండి పిడిఎస్ బియ్యం నిర్ధారణ కోసం శాంపిల్స్ తీసి భీమవరం జిల్లా కేంద్రానికి పంపి నిర్దేశిత రుసుము చెల్లించవలసివచ్చేదని తెలిపారు. అయితే కొత్తగా ర్యాపిడ్ మొబైలు టెస్టింగ్ కిట్స్ వచ్చినందున ఈ టెస్ట్ చాలా సులువుగా క్షేత్ర స్థాయిలోనే చేసి నిర్ధారణ చేసుకునేందుకు వెసులుబాటు కలిగిందన్నారు. ఈ సందర్భంలో డీఎస్ఓ ఎన్ సరోజ, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, ఏ ఎస్ ఓ ఎం.రవిశంకర్ ఉన్నారు.

## వైభవ్ ఆదర్శ్ లయన్స్ క్లబ్ చే ట్రై సైకిల్ బహుకరణ



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** నిరుపేద ప్రజలకు సహాయ సహకారాలు అందజేయడంలో ఏలూరు వైభవ్ ఆదర్శ్ లయన్స్ క్లబ్ ముందుకు రావడం సంతోషకరమని సాయి రాకేష్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎస్ ఆర్ఆర్వి బి ఎ నరసింహ రాజు పేర్కొన్నారు. మండలంలో గవరవరం గ్రామానికి చెందిన రాఘవ రాజు రాంబాబుకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెల్లంకి సత్య స్వరూప్, కె నిరంజన్, పి ఏ కృష్ణ ఉచితంగా ట్రై సైకిల్ ను శుక్రవారం అందజేయడం జరిగింది. రాంబాబు వికలాంగుడు కావడంతో నడవలేని స్థితిలో ఉన్న అతనిని గుర్తించి వైభవ్ ఆదర్శ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ అతనికి అందజేయడం పట్ల గ్రామస్తులు లైన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నారా కేశవరావు, సింగరపు సాయిబాబు, సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

## డైమండ్స్ లయన్స్ కేన్సర్ ఆధ్వర్యంలో అవగాహన



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** కేన్సర్ మహమ్మారి ని గుర్తిద్దాం నియంత్రిద్దాం డాక్టర్ సూరపు రమాదేవి అన్నారు. లయన్ బడుగు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గుణ్ణం ఫంక్షన్ హల్ లో జరుగుతున్న ఉచిత యోగా కేంద్రం లో కేన్సర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు సహకారం తో కేన్సర్ అవగాహన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నిత్యం మనం చేసే పొరపాట్లు వల్ల కేన్సర్ ని కొని తెచ్చు కుంటున్నామని వేడి ఆహారం పదార్దాలు ప్లాస్టిక్ కవర్స్ తో తెచ్చుకోవడం మంచిది కాదని, అటువంటి ఆహారం తీసుకోవడం కేన్సర్ కొని తీసుకోవడం అని తెలుసుకోవాలని, ప్లాస్టిక్ వాడకం మానవుల మనుగడ కు పర్యావరణ కి చేటు అని ప్లాస్టిక్ మానాలని డైమండ్స్ లయన్స్ తరుపున విజ్ఞప్తి చేసారు. లయన్స్ 316జి జిల్లా గవర్నర్ ఎన్ వి వి ఎస్ పాపారావు నాయుడి పిలుపు మేరకు కేన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు. 316జి లయన్స్ జిల్లా గవర్నర్ టీం ప్రచురించిన కేన్సర్ అవగాహన కరపత్రంలు అందించారు. ఈ కార్యక్రమం లో యోగ సభ్యులు కొమరపురి నూకరాజు, బుద్దన శ్రీనివాస్ ప్రసాద్, చిట్టెమ్మ, పాబోలు అమర్నాథ్ బహురోజు సుధాకర్ డైమండ్స్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** నిత్యావసర వస్తువులపై జిఎస్టి తగ్గింపు ధరలతో ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని పోలవరం ఇంచార్జ్ లేబర్ ఇన్స్పెక్టర్ లలిత కుమారి తెలిపారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో శుక్రవారం శ్రీలక్ష్మి శ్రీనివాస జనరల్ స్టోర్స్ వద్ద చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మద్దు మోహన్ ఆధ్వర్యంలో ప్రజలకు జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు కొనుగోలు చేసే నిత్యవసర వస్తువుల ధరలపై జిఎస్టిని తగ్గించడం ద్వారా పేద మధ్య తరగతి కుటుంబాల వారికి ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొలిశెట్టి శ్రీనివాస్, కంభం పాటి సాయి కృష్ణ, సొలస వెంకటేశ్వరరావు, గంట లక్ష్మణరావు, సొలస హర్ష, రాంబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వ్యాపారులు పాల్గొన్నారు.